మహనీయుడు అంబేద్కర్ : ఆళ్ల నాని

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు ఆహర్నిశలు శ్రమించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆళ్ల నాని పేర్కొన్నారు. ఈనెల 19న విజయవాడలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో ఈ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లతో ఆయన బుధవారం సమీక్ష నిర్వహించారు. ఏలూరు నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇడా ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌లు ఎన్.సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, మంచెం మైబాబు, ఎఎంసి ఛైర్మన్ నెరుసు చిరంజీవులు, పలువురు కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రబీ బెంగ..!

రబీ సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. నాట్లు పూర్తయ్యేసరికి మరో మూడు వారాలు పట్టే అవకాశం కనిపిస్తోంది. సాగుకు అదును తప్పే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండడంతో రైతులకు ఏంచేయాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది.

- రెండుజిల్లాల్లోనూ పూర్తికాని నాట్లు
- ఇప్పటి వరకూ 40 శాతం నాట్లు మాత్రమే పూర్తి
- మరో రెండువారాలకుపైగా పట్టే పరిస్థితి
- అదునుదాటడంతో వెదజల్లాలంటున్న అధికారులు
- దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం
- ఆందోళనలో రెండుజిల్లాలోని రైతాంగం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత రబీలో పశ్చిమగోదావరి జిల్లాలో 2.25 లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 98,726 ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. గడిచిన డిసెంబర్ నెలఖారుకు రబీనాట్లు పూర్తికావాలని అధికారులు ప్రణాళికలు వేశారు. డిసెంబర్ మొదటివారంలో మిచౌంగ్ తుపాను విరుచుకుపడడంతో రబీ పరిస్థితి మొత్తం తారుమారైంది. ఖరీఫ్ మాసూలు పూర్తయ్యేసరికి సమయమంతా గడిచిపోయింది. దీంతో నారుమడులు వేయడంలో తీవ్ర ఆలస్యం నెలకొంది. జనవరి 20వ తేదీ వచ్చినా ఇప్పటి వరకూ పశ్చిమ, ఏలూరు జిల్లాలో 40 శాతం మాత్రమే నాట్లు పూర్తయ్యాయి. ఇంకా 60 శాతం నాట్లు పూర్తికావాల్సి ఉంది. ఏలూరు జిల్లాలో 98.726 ఎకరాలకు గాను, 40 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు నాటిన పరిస్థితి నెలకొంది. నిడమర్రు, భీమడోలు వంటి పలు మండలాల్లో కొల్లేరుకు ఆనుకుని ఉన్న సాగుకు సంబంధించి నారుమడులు వేసి రెండు, మూడురోజులు మాత్రమే అవుతోంది. దీంతో ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గడిచిన ఖరీఫ్‌లో తుపాను ప్రభావంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ధాన్యం తడిసిపోయి, రంగుమారడంతో అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి కొనసాగింది. వర్షాలకు తడిసిపోవడంతో రెట్టింపు ఖర్చులయ్యాయి. దీంతో ఖరీఫ్‌లో దిగుబడులు కొంతమెరుగ్గా వచ్చినప్పటికీ రైతులకు నష్టాలే మిగిలాయి.

ఆశలన్నీ రబీపైనే..

ఖరీఫ్‌లో తీవ్ర నష్టాలు మూటగట్టుకున్న రైతులు రబీసాగుపై ఆశలన్నీ పెట్టుకున్నారు. అయితే క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. సంక్రాంతి తర్వాత నాట్లు నాటితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనుందని రైతులు గత అనుభవాలను గుర్తుచేసుకుంటున్నారు. ఈ ఏడాది మరింత దారుణంగా రబీ పరిస్థితి ఉంది. పెట్టుబడులు పెట్టి సాగుచేసిన తర్వాత దిగుబడి రాకపోతే పరిస్థితి ఏంటన్న భయం రైతులకు నిద్రలేకుండా చేస్తోంది. రెండు జిల్లాల రైతుల్లోనూ రబీసాగుపై తీవ్ర ఆందోళన నెలకొంది. రెండు జిల్లాల్లో సాగుతున్న సాగులో 70 శాతంపైగా కౌలురైతులే చేస్తున్నారు. ఖరీఫ్‌లో కౌలురైతులు తీవ్రంగా నష్టపోయినా నష్టపరిహారం జాబితాలో మాత్రం భూయజమానుల పేర్లే నమోదయ్యాయి. బ్యాంకుల్లో పంటరుణం తీసుకున్న రైతులకే బీమా వర్తిస్తోంది. దీంతో పంటనష్టం గానీ, బీమా గానీ కౌలురైతులకు అందే పరిస్థితి లేకుండా పోయింది. రబీలోనూ నష్టాలు చవిచూస్తే కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. మరోపక్క సాగునీటి సమస్యపైనా రైతుల్లో తీవ్ర గుబులు నెలకొంది. ఈ ఏడాది సాగునీరు తక్కువగా ఉండడంతో వంతులవారీ విధానంలో రబీకి సాగునీరు అందించేందుకు నిర్ణయించారు. ఫిబ్రవరి రెండోవారం వరకూ నాట్లు సాగితే ఏప్రిల్ నెలాఖరు వరకూ సాగునీరు సరఫరా చేయాల్సి ఉంటుంది. సాగునీటి సమస్య ఏర్పడితే పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉంది. రబీసాగు అదును తప్పడంతో ముందుముందు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అన్న భయం అన్నదాతను వెంటాడుతోంది. రబీసాగుకు అదునుతప్పడంతో వెదజల్లే పద్ధతి అవలంబించాలని అధికారులు రైతులను కోరుతున్నారు. దీంతో ఏలూరు జిల్లాలో వెదజల్లే ప్రక్రియ పలుచోట్ల కొనసాగుతోంది. సాగునీటి సరఫరాపై అధికారులు ఇప్పటినుంచే సరైన ప్రణాళికలు రూపొందించకపోతే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

నారాయణపురంలో జగనన్న స్థలాలు..
ఉన్నట్టా.. లేనట్టా..!

స్థలాలిచ్చి ఏళ్లు గడుస్తున్నా ఫలితం శూన్యం
అయోమయంలో లబ్ధిదారులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురంలో జగనన్న ఇళ్ల నిర్మాణం సాకారం అవుతుందా.. లేదా అనే అయోమయంలో లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారు. ఈ గ్రామంలో 206 మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. వీరందరికీ ఇళ్ల స్థలాల కోసం 5.69 ఎకరాలు అవసరం. అయితే నారాయణపురంలో అంత భూమి అందుబాటులో లేకపోవడంతో ఉంగుటూరు రెవెన్యూ పరిధిలో రెండు చోట్ల 2.78 ఎకరాలు, మరోచోట 2.53 ఎకరాల భూమిని 2020లో ఎకరం రూ.54 లక్షల వంతున వైసిపి ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో 2.78 ఎకరాల విస్తీర్ణంలో రూ.68 లక్షలతో గతేడాది జనవరిలో మెరక చేసి అందులో 104 ప్లాట్లు విభజించి రాళ్లు వేశారు.

రెండో ప్లాటులో జామాయిల్ చెట్లే అడ్డంకి..!

రెండో లేఅవుట్ భూమి 2.53 ఎకరాల విస్తీర్ణంలో జామాయిల్, టేకు, తాడి చెట్లు ఉన్నాయి. వాటిని తొలగిస్తేగాని మెరక చేసే అవకాశం లేదు. అయితే అటవీ శాఖాధికారుల నుంచి అనుమతుల కోసం రెవెన్యూ అధికారులు ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తూనే ఉన్నారు. అయితే సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. అటవీ అధికారుల అనుమతులు వస్తేనే చెట్లు తొలగించాల్సి ఉంటుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తొలుత జామాయిల్, టేకు, తాడిచెట్లు విలువ చాలా ఎక్కువగా అంచనా వేయడం, దాన్ని కటింగ్ చేయడంలో సాంకేతిక సమస్యలు వచ్చినట్లు తెలుస్తోంది. అందులో చెట్లను రెవెన్యూ శాఖే కటింగ్ చేయించి కలపను వేలం వేయించి వచ్చిన సొమ్మును ప్రభుత్వానికి జమ చేసేలా అధికారులు భావించినా కార్యరూపం దాల్చలేదు. రెవెన్యూ శాఖ కటింగ్ చేయించేందుకు వేసిన అంచనా ఖర్చుకి.. బయట చెట్లు కొట్టే బంటా కూలీల ధర, ట్రాన్స్‌పోర్టు ఖర్చులకు పొంతన లేకపోవడంతో సంబంధిత దస్త్రం జిల్లా అధికారుల వద్ద ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ప్రతిఒక్కరికీ సొంతింటి కల సాకారం అవుతుందో.. లేదోననే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొంది.

డిపిఆర్ రాక 104 మందికి నిరాశ

మొదటి ప్లాటులో మెరక చేసి రాళ్లు వేసి పొజిషన్ చూపించిన 104 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అనుమతులు రాలేదు. కేంద్రం నుంచి డిపిఆర్ మంజూరు కాకపోవడంతో ఆలస్యానికి కారణమని హౌసింగ్ ఎఇ సురేష్‌బాబు చెప్పారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

జిల్లాలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేయడంతోపాటు సంబంధిత శాఖలు మరింత సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 26వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏలూరు ఆర్‌డిఒ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారన్నారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. జాతీయ సమైఖ్యత, సమగ్రతలు ఉట్టిపడేలా సాంస్కృతిక ప్రదర్శనలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఇఒను కలెక్టర్ ఆదేశించారు. వేదికను రంగు రంగుల పూలతో అందంగా ముస్తాబు చేయాలని జిల్లా ఉద్యానశాఖ అధికారిని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతోపాటు ప్రజలు వేడుకలు తిలకించేందుకు వీలుగా షామియానాలు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్‌ను డిఆర్‌డిఎ పీడీ, హౌసింగ్ పీడీ పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు స్పష్టంగా తెలియబర్చేలా ప్రగతి శకటాలను ప్రదర్శించాలన్నారు. ఏర్పాట్లను జెడ్‌పి సిఇఒ, డ్వామా పీడీ పర్యవేక్షించాలన్నారు. శాఖల్లో ఉత్తమ పనితీరు కనబర్చే వారికి ప్రశంసా పత్రాలు బహూకరించే క్రమంలో జిల్లా అధికారులు ఈనెల 23వ తేదీలోగా ఆయా సిబ్బంది పేర్లను సిఫార్సు చేయాలన్నారు. ఇందుకోసం డిఆర్ఒ ఆధ్వర్యంలో కమిటీ ఆ పేర్లను పరిశీలించి 24వ తేదీ ఉదయానికి తమకు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏలూరు డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్ కె.ఖాజావలీ, జెడ్‌పి సిఇఒ కెఎస్ఎస్. సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, హౌసింగ్ పీడీ కె.రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసరావు, ఆర్అండ్‌బి ఎస్‌సి జాన్ మోషే, డ్వామా పీడీ ఎ.రాము పాల్గొన్నారు.

22న ఓటరు తుది జాబితా విడుదల : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో స్వచ్ఛమైన ఓటరు జాబితా తయారీలో ప్రతి విషయాన్నీ ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నామని, ఈ నెల 22న ఓటరు తుది జాబితా విడుదల చేయనున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకూ మొత్తం 16,24,413 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై జనవరి 16వ తేదీ వరకూ వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకూ 3,16,259 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 2,96,833 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ఇంకా ఫారం-6 కింద 910, ఫారం-7 కింద 1303, ఫారం-8 కింద 1912 మొత్తం కలిసి 4,125 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. ఓటరు తుది జాబితాను ఈ నెల 22వ తేదీన ప్రకటించనున్నామని తెలిపారు. కచ్చితమైన, దోషరహిత ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో ప్రతి విషయాన్నీ రాజకీయ ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సమావేశంలో సిర్రా భరత్ (బిఎస్‌పి), నెరుసు నెలరాజు (బిజెపి), పి.ఆదిశేషు (సిపిఎం), ఆర్.రామ్మోహన్‌రావు (కాంగ్రెస్), పాలి ప్రసాద్ (టిడిపి) పాల్గొన్నారు.

ఒత్తిళ్లకు తలొగ్గం.. సమ్మె విరమించం

37వ రోజు కొనసాగిన సమ్మె - అధికారుల షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మె 37వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుధవారం ఏలూరు పాత బస్టాండ్ నుంచి అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద ఉన్న ఏలూరు ప్రాజెక్టు ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీలను వెంటనే విధుల్లో చేరమని ఇచ్చిన నోటీసులకు సమాధానాలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు టి.రజిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ప్రయోగాలు చేసినా అంగన్వాడీలు తిప్పి కొడతారన్నారు. అంగన్వాడీలు అడిగిన న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఏలూరు ప్రాజెక్టు కార్యదర్శి దుర్గాభవాని, స్వప్న, అరుణ, ఆందోళనమ్మ, రామలక్ష్మి, ఉదయలక్ష్మి, సిఐటియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి వి.సాయిబాబు, బి.జగన్నాథరావు పాల్గొన్నారు.

భీమడోలు : భీమడోలు కేంద్రంగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 37వ రోజు చేరింది. అనంతరం అంగన్వాడీలు తమకు జారీ చేసిన షోకాజ్ నోటీసులకు తగు రీతిలో వివరణలు ఇస్తూ రాసిన వినతి పత్రాలతో భీమడోలు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. భీమడోలు జంక్షన్‌లో అంగన్వాడీలు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం ఐసిడిఎస్ పిఒ కార్యాలయంలో వినతిని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజుతో పాటు సిఐటియు నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, నారాపల్లి రమణ రావు పాల్గొన్నారు.

కైకలూరు : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 37వ రోజు కొనసాగింది. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా అంగన్వాడీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిడిపిఒ కార్యాలయం ముట్టడించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు జె.గోపి మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన దీక్ష బుధవారానికి 37వ రోజుకు చేరుకుంది. బుధవారం అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి బారులు తీరి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు తక్షణమే వాటిని నెరవేర్చాలని, తమని పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్.హనుమాన్లు, జి.రాజు, పద్మజ్యోతి, ప్రేమాంజలి, రమాదేవి పాల్గొన్నారు.

చింతలపూడి : విజయవాడలో చేపట్టిన అంగన్వాడీల నిరవధిక నిరాహార దీక్ష జయప్రదం కావాలని, అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సరోజిని, మాణిక్యం డిమాండ్ చేశారు. పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తలపెట్టిన సమ్మె 37వ రోజుకి చేరుకుంది. చింతలపూడిలో అంగన్వాడీలు సమ్మె శిబిరం నుంచి ప్రదర్శనగా ఐసిడిఎస్ కార్యాలయానికి బయలుదేరి అంగన్వాడీలపై ప్రయోగించిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెఎన్.కుమారి, బి.ఫణి, పద్మ, ఈశ్వరి, సరళ, మార్తమ్మ, సత్యవతి, అరుణ, కవిత, బాబి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మండల కేంద్రంలో అంగన్వాడీ నిరసనలు 37వ రోజుకు చేరుకున్నాయి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబు, పి.భారతి, పోలవరం సిఐటియు మండల కార్యదర్శి పి.ఎల్, ఎస్.కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ప్రభుత్వం నుంచి అందిన షోకాజ్ నోటీసులుకు సమాధానం ఇవ్వడానికి కొయ్యలగూడెం బస్టాండ్ నుంచి ఐసిడిఎస్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి సిడిపిఒ పిఒ స్వర్ణ కుమారికి షోకాజ్ నోటీసులుకు వివరణ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా వివరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం, కొయ్యలగూడెం మండలం నుంచి అంగన్వాడీలు సుమారుగా మూడు వందల మంది తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షులు శివ రత్న కుమరి, పి.పద్మజ, జె.నాగవేని, కె.మాధవి, సిహెచ్.సునితరయల్, బొబ్బిలి చిట్టి, కె.జ్యోతి, కె.మాధవి, పి.పద్మ, పోలవరం నుంచి సరస్వతి, పద్మావతి, వేణి, సీత, సత్యవతి పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : అంగన్వాడీలు సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని ఐసిడిఎస్ పిఒ తులసికి షోకాజ్ నోటీసులకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నాగమణి, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 37 రోజులు కావస్తున్నా ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరించడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, సిఐటియు జీలుగుమిల్లి మండల కార్యదర్శి కొండలరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తామ ముత్యాలమ్మ, పుష్ప, రామలక్ష్మి, కృపామణి, ఎస్తేరు, మున్ని, దుర్గ, పోచమ్మ, నాగమణి పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 37వ రోజున కైకలూరు తరలి వెళ్లారు. కైకలూరు తహశీల్దార్ కార్యాలయం నుంచి మార్కెట్ యార్డ్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం పట్ల నిరసన తెలుపుతూ సిడిపిఒ ఆనంద్‌కు వినతిని అందజేశారు. అంగన్వాడీ సంఘం నాయకులు షేక్ అబిదా బేగం, జెక్కంశెట్టి మేనక లక్ష్మి, కొప్పినీడి రమాదేవి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యాన సంతకాల సేకరణ



సంతకాలు చేస్తున్న నేతలు

ఏలూరు అర్బన్ : అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఏలూరులో అఖిలపక్ష పార్టీలు సంతకాల సేకరణ ప్రారంభించాయి. బుధవారం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతుగా అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బద్ద వెంకటరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, జనసేన నగర అధ్యక్షులు కాశీ నరేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసిపి అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఒక వెయ్యి అదనంగా జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయమని ఐదు సంవత్సరాల నుంచి అంగన్వాడీలు అడుగుతున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే గత్యంతరం లేక అంగన్వాడీ కార్యకర్తలు నేడు రాష్ట్రంలో సమ్మె చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఇప్పటికైనా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే అఖిలపక్ష పార్టీలన్నీ అంగన్వాడీ సమ్మెకు మద్దతుగా రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సెక్రెటరీ బండి వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు కె.కృష్ణమాచార్యులు, సిపిఐ ఏలూరు నగర కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కార్యదర్శి పి.ఆదిశేషు, సిపిఎం నాయకులు ఎస్.సత్యనారాయణ, సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, మావూరి విజయ పాల్గొన్నారు.

భీమడోలులో..



బుట్టాయగూడెంలో వినతినిస్తూ..

చింతలపూడిలో..

నూజివీడులో..

కలిదిండి : కైకలూరులోని ర్యాలీలో పాల్గొన్న అంగన్వాడీలు

28వ తేదీ వరకూ కులగణన : ఎంపిడిఒ

ప్రజాశక్తి - భీమడోలు

మండల పరిధిలో కులగణన కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతుందని ఎంపిడిఒ పద్మావతి దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లతో పాటు బాధ్యులైన ఇతర అధికారులు పాల్గొంటారని ఎంపిడిఒ అన్నారు. గతం కన్నా భిన్నంగా ఒక కుటుంబం మొత్తంలోని సభ్యుల వివరాలు సేకరించే క్రమంలో కనీసంగా ఆ కుటుంబానికి చెందిన ఒక సభ్యుడు సేకరించిన వివరాలు సక్రమమే అంటూ ఇకెవైసి చేసే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమడోలు మండల స్థాయిలో భీమడోలు హైస్కూల్ వేదికగా వాలీబాల్ పోటీలు నిర్వహించామని ఎంపిడిఒ తెలిపారు దీనిలో ఏడు జట్లు పాల్గొన్నాయని వివరించారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఆటలపోటీలు

కలిదిండి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శ్రామిక సంబరాలను మండలంలోని మూలలంక, భాస్కరరావుపేట గ్రామాల్లో యువతకు ముగ్గుల, రన్నింగ్, స్లో సైక్లింగ్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, రైతు సంఘం నాయకులు వి.భాస్కరరావు, కె.శ్రీనివాసరావు, కెవిపిఎస్ నాయకులు ముంగం సురేష్, మహిళా సంఘం నాయకులు వి.కృష్ణవేణి, వి.వరలక్ష్మి, ఎం.లక్ష్మి, డివైఎఫ్ఐ నాయకులు గద్దె అనిల్ కుమార్, పి.వెంకట రామకృష్ణ, జక్కంశెట్టి పెద్దిరాజు పాల్గొన్నారు.

ముగిసిన సంక్రాంతి వేడుకలు

కొయ్యలగూడెం : మండల కేంద్రంలో పండుగ వాతావరణం ముగిసింది. గత మూడు రోజుల నుంచి ఆహ్లాదకరంగా పేకాట, గుండాటలు జరిగాయి. పోలీసుల హెచ్చరిక నేపథ్యంలో బుధవారంతో బరులన్నీ మూతపడ్డాయి. ఈ మూడు రోజుల్లో రూ.లక్షలు చేతులు మారాయి. కొన్నిచోట్ల ఘర్షణలు కూడా చోటుచేసుకున్నాయి. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని కొయ్యలగూడెం ఎస్ఐ హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కలిదిండి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసించిన 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. వారు చదువుకున్న పాఠశాలలోనే అందరూ ఒకచోట 26 ఏళ్ల తరువాత కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. సంతోషంగా ఆట, పాటలతో గడిపారు. వారిలో 20 మందికి పైగా పోలీస్ శాఖలో, ఉపాధ్యాయ వృత్తిలో ఐదుగురు, సాఫ్ట్‌వేర్‌లో స్థిరపడిన వారున్నారు. హైకోర్టు లాయర్ వీరగాని నాగేశ్వరరావు, పోలీస్ కమెండో శాఖ ఆక్టోపస్ గౌంతటియాన ఏడుకొండలు, తాడేపల్లిగూడెం సిఐ ఎస్ ఆకిల్ జమా పాల్గొన్నట్లు స్థానిక నిర్వాహకులు గొట్టు ముక్కుల సోమరాజు, ఇమ్మానేని వెంకన్న బాబు, మావులూరి ఈశ్వరరావు, గొరిపర్తి వెంకట రెడ్డి, గంధం సతీష్ తెలిపారు. నాటి గురువులైన పెండ్యాల వెంకటేశ్వరరావు, సరహరిశెట్టి శ్రీహరి, పసుపులేటి మురళీకృష్ణ, జ్ఞాన ప్రసూనాంబ, రవి శంకర్, పరుచూరి పూర్ణ చంద్రరావు, సంధినాని ప్రసాద్‌ను సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు.

నేడు రాఘవపురంలో బిసి గర్జన

చింతలపూడి : జనవరి 19వ తేదీన రాఘవపురంలో జరిగే బిసి గర్జనకు నాయకులు, కార్యకర్తలు అందరూ పక్కాగా ఉండి సభను పెద్ద సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని చింతలపూడి మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. చింతలపూడి పట్టణంలో రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జయహో బిసి నియోజకవర్గస్థాయిలో విజయోత్సవ వేదికగా టిడిపి కార్యాలయంలో బిసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ యువత అధ్యక్షులు బొమ్మిజ అనిల్, మండల టిడిపి అధ్యక్షుడు మాటూరి వెంకటరామయ్య, బిసి మండల అధ్యక్షులు మిద్దె సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్కుపల్లి గోకవరంలో మాంసం దుకాణంలో తగాదా

ఉంగుటూరు : అక్కుపల్లి గోకవరంలో చికెన్ దుకాణాల వద్ద ఇద్దరు వ్యాపారస్తుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కైకరానికి చెందిన కోతద దుర్గారావు అక్కుపల్లి గోకవరంలో చికెన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మరో కుటుంబం కూడా చికెన్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో దుర్గారావు తక్కువ ధరలకు చికెన్ అమ్ముతున్నారని వాదనలో అక్కుపల్లి గోకవరానికి చెందిన శ్రీను దంపతులు ఇద్దరూ కైకరానికి చెందిన దుర్గారావుపై తాడిపట్టితో దాడి చేయగా తీవ్రంగా గాయపడిన అతన్ని తొలుత గూడెం ప్రభుత్వాసుపత్రికి అక్కడ నుంచి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ మణికుమార్ చెప్పారు.

'రా కదలి రా' సభ విజయవంతం చేయాలి

ముదినేపల్లి : గుడివాడలో శుక్రవారం జరిగే రా కదలిరా సభను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి కోరారు. మండలంలోని పెదపాలపర్రులో టిడిపి, జనసేన నాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు గుడివాడలో జరిగే బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేసి సభ విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలన్నారు.

రైతులకు నష్టపరిహారం అందేదెప్పుడు?

నిలిచిపోయిన ఎత్తిపోతల పథకం కాలువ పనులు

మెట్ట ప్రాంతాల రైతులపై నీళ్లు చల్లిన ప్రభుత్వం

ఆవేదనలో రైతన్నలు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వటం లేదు. ప్రభుత్వాలు రైతులను మానసికంగా కృంగదీస్తున్నాయని చింతలపూడి ఎత్తిపోతల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట మండలాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో మొదలు పెట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మెట్ట ప్రాంతల రైతుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పక్షంపై విరుచుపడిన వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర యేళ్లలో దీనిపై స్పదించకపోవటం గమనార్హం, పార్టీ అధికారంలోకి రాగానే చింతలపూడి ఎత్తిపోతల పథకం రైతులకు న్యాయం చేస్తామని 2019 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన, ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి న్యాయం జరగని పరిస్థితి. చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ, ఎంపీ అనేక మార్లు చింతలపూడి రైతులకు హామీ ఇచ్చి పట్టించుకోని పరిస్థితి నెలకొంది.

2016వ సంవత్సరం జనవరిలో మొదలైన చింతలపూడి ఎత్తిపోతల పథకం, కాలువ గుడ్డిగూడెం నుంచి మొదలై జీలుగుమిల్లి, టి.నర్సాపురం, చింతలపూడి మీదగా కృష్ణాజిల్లాకి వెళ్తుంది. దీని కోసం ఆయా ప్రాంతాల్లో రైతులనుంచి భూమిని సేకరించి పనులు ప్రారంభించారు.

అసైన్డు, జిరాయతి భూములకు ప్రభుత్వం ఒకే ధర చెల్లిస్తోంది. అయినా కొన్నిచోట్ల ఎక్కువ రేట్లు, కొన్నిచోట్ల తక్కువ ఇస్తుండటంతో నష్టపోతున్నామని బాధిత రైతులు అడ్డుకున్నారు. రిలేదీక్షలు, రాస్తారోకోలు, వంటా వార్పు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి వైసిపి పూర్తి మద్దతు తెలియజేసింది.



నిర్వాసితులు రిలే దీక్షలు (పాతచిత్రం)

రూ.కోట్లు ఖర్చు చేసినా కాలువ అసంపూర్తిగానే మిగిలిపోయింది.

గోదావరి జలాలు వస్తే మెట్ట మండలాల్లో సాగు, తాగునీటి సమస్యలు తీరుతాయని ఎదురుచూస్తున్న రైతులకు ప్రజల కోరికకు అధికారులు, రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతో ఇప్పట్లో నెరవేరేటట్లు లేదు.

చింతలపూడి మండలం కాంతపాలెం వద్ద ఆరేళ్ల క్రితం పనులు అడ్డుకున్నారు. అదేవిధంగా యర్రగుంటపల్లి కాలువ నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. పక్కనే ఉన్న కొమ్ముగూడెం రైతులకు రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించి, యర్రగుంటపల్లి రైతులకు రూ.12.50 లక్షలు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ఎకారానికి రూ.30 లక్షలు వరకు చెల్లించాలని అప్పటి వరకు పనులు చేయనిచ్చేది లేదని చెప్పటంతో అప్పటి నుంచి ఆ భూములు క్రయవిక్రయాలు ఆగిపోయాయి. అత్యవసర సమయంలో రైతులకు రుణ సదుపాయం అవకాశం లేకుండా పోయిందని, ప్రభుత్వం ఇచ్చే పరిహారంతో మరోచోట భూములు కొనే పరిస్థితి లేదని, తమ ప్రాంతాల్లో భూములు విలువలు పెరిగిపోయాని చెబుతున్నారు. పెరిగిన భూములు విలువ ప్రకారం నష్టపరిహరం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

చింతలపూడి ఎత్తిపోతల రైతులకు నష్టపరిహరం ఇవ్వాలని గత నాలుగున్నర యేళ్లగా అధికారుల వద్దకు రాజకీయ నాయకులు వద్దకు తిరిగి తిరిగి ముఖ్యమంత్రికి వినతిని అందజేశాం. మమ్మల్ని పట్టించుకునే వాళ్లు లేరు. భూమిని కోల్పోయి, సరైన నష్టపరిహారం అందక మానసికంగా కృంగిపోతున్నాం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

ఎకరానికి రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలి

చింతలపూడి ఎత్తిపోతల కాలువలో మూడు ఎకరాల పొలం పోతుంది. పక్కన ఉన్న కొమ్ముగూడెంలో రూ.20 లక్షలు ఇస్తున్నారు. మాకు రూ.12.50 లక్షలు ఇస్తామంటున్నారు. ఇదెక్కడి న్యాయం ఎకారానికి రూ.30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.

పిడమర్తి ముత్తారెడ్డి, రైతు

నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి

మా పొలం ఎకరం రూ.50 లక్షలకి అడిగితే ఇవ్వలేదు. కాలువ మా పొలం మీదగా వెళ్తుంది. ప్రభుత్వం రూ.15 లక్షలు ఇస్తామంటుంది. ఇదెక్కడి న్యాయం, ప్రభుత్వం రూ.30 లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

సత్యానారాయణ రెడ్డి, రైతు

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు : ఎంపిడిఒ

ముసునూరు : గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని మహాత్మా గాంధీ కలలగన్న స్వరాజ్యం గ్రామ స్వరాజ్యం అని ఎంపిడిఒ జి.రాణి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముసునూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొండా దుర్గా భవాని వెంకట్రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సుపరిపాలన, గ్రామ ప్రణాళిక అభివృద్ధి, గ్రామ సచివాలయ నిధులు, ప్రణాళిక విధానాలపై గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ ఆఫీస్ ఇఒ కూచిపూడి సాయిరాం, ఇఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో

I.A. No. 1695/2023 in O.S. No. 512/2023

Between:
మేడపాటి పార్వతి -పిటీషనరు/వాది
మరియు
మేడపాటి శాంతిలక్ష్మి -రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్/ప్రతివాది: మేడపాటి శాంతిలక్ష్మి, భర్త: శ్రీహరి గోపాలరెడ్డి, హిందూ, స్త్రీ, ప్లాట్ నెంబరు: 3, 1st ఫ్లోర్, శ్రీరాఘవేంద్ర ఎన్‌క్లేవ్, చెరుకువాడ, పెనుగొండ, పెనుగొండ మండలం.

పై నంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకుని యుండుటలేదు. కాబట్టి పై కోర్టు వారి ఎదుట **ది. 06-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయి పై పిటిషన్ నందు మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నంబరు పిటిషన్ తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

G.V.V.APPAJI
తణుకు వాది తరపు న్యాయవాది, రేలంగి
ది.12-01-2024 సెల్: 9948809596

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 11 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తలసేమియా, సికిల్ సెల్, అనీమియా వంటి దీర్ఘకాలిక రోగుల రక్తమార్పిడికి రక్తదాతల సహాయం ఎంతో అవసరమని అన్నారు. బుధవారం తలసేమియా చిన్నారులతో పాటు వారి సహాయకులకు 35 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన శ్రీవిద్యాలయం హెడ్మాస్టర్ ఈడుపుగంటి విష్ణుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, రెడ్‌క్రాస్ గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, మానవత సభ్యులు రత్నాకర్ రావు పాల్గొన్నారు.

నేడు సామాజిక సమతా సంకల్ప బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు

సామాజిక సమతా సంకల్ప మహోత్సవాల్లో భాగంగా గురువారం బైక్ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత అధికారులతో బైక్ ర్యాలీ, మానవహారం కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా సామాజిక సంకల్పం పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా బైక్ ర్యాలీ ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 9 గంటలకు మొదలై ఫైర్ స్టేషన్ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా అల్లూరి సీతారామరాజు స్టేడియం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం మానవహారం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జయప్రదం చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని డిఆర్‌డిఎ పీడీని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నందున ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏలూరు డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్ కె.ఖాజావలి, జెడ్‌పి సిఇఒ కెఎస్-ఎస్.సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు, హౌసింగ్ పీడీ కె.రవికుమార్, ఎస్.వెంకటకృష్ణ పాల్గొన్నారు.

భీమడోలు : విజయవాడలో ఈనెల 19వ తేదీన నిర్వహించనున్న సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ, దానికి అనుబంధంగా నిర్వహించే సామాజిక సమతా సంకల్ప సభకు అవసరమైన జన సమీకరణ బాధ్యతను ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయిలో ఎంపిడిఒ పద్మావతికి అప్పగించారు. భీమడోలు మండలం నుంచి సభలో పాల్గొనేందుకు ఆసక్తిగల వారిని తరలించే నిమిత్తం ఏడు బస్సులు కేటాయించారు. 350 మందిని తరలించటం లక్ష్యంగా నిర్వహించారు. ఈ మేరకు ఎంపిడిఒ భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ సచివాలయాల వారీగా సభకు తరలి వెళ్లే వారిని పేర్లను నమోదు చేసే కార్యక్రమాన్ని సచివాలయాలకు అప్పగించారు.. సమీకరణలో భాగంగా సభలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన వారిని సచివాలయాల వద్ద బస్సు ఎక్కించే బాధ్యత, వారికి అల్పాహారం అందించే ఏర్పాట్లను గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపడతారని తెలిపారు.

దెందులూరు ఎంపిడిఒగా శ్రీలత బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వి.శ్రీలత బుధవారం విధుల్లో చేరారు. ఈమె కృష్ణా జిల్లా డ్వామా ఎపీడీగా పనిచేస్తూ ప్రస్తుతం ఎంపిడిఒగా విధులలో చేరారు.

మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో

O.S. No. 512/2023

Between:
మేడపాటి పార్వతి -వాది
మరియు
మేడపాటి శాంతిలక్ష్మి -ప్రతివాది

ప్రతివాది: మేడపాటి శాంతిలక్ష్మి, భర్త: శ్రీహరి గోపాలరెడ్డి, హిందూ, స్త్రీ, ప్లాట్ నెంబరు: 3, 1st ఫ్లోర్, శ్రీరాఘవేంద్ర ఎన్‌క్లేవ్, చెరుకువాడ, పెనుగొండ, పెనుగొండ మండలం.

పై నంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా అందుకుని యుండుటలేదు. కాబట్టి పై కోర్టు వారి ఎదుట **ది. 06-02-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయతు** మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయి పై దావా నందు మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్ష మందు పై నంబరు దావా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

G.V.V.APPAJI
తణుకు వాది తరపు న్యాయవాది, రేలంగి
ది.12-01-2024 సెల్: 9948809596

In the Court of the Additional Senior Civil Judge, Eluru

E.P. No. 33/2021
O.S. No. 257/2014

Mungara George ...DHr
AND
Daggumalli Deveedu Raju and Others ...JDrs

వేలం ప్రకటన

పై నెంబరు గల E.P. No. 33/2021 గ్రంధములో ఈక్రింది తెలిపిన EP Schedule దాఖల ప్రోపర్టీని శ్రీ కోర్టు వారు **ది. 02-02-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు అనగా వేలంలో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ 1/4 వంతు అమౌంట్‌తో పై తెలిపిన కోర్టు ఎదుట హాజరు కావలెను.

SCHEDULE

West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Pydichintapadu (V), Survey No. 91, an extent of 100 sq.yards of site and RCC building therein bearing D.No. 1-105, within the following boundaries.

EAST: House site of Daggumalli Chakradhara Rao alias Chakra Rao. **NORTH:** Lane. **WEST:** House site of Daggumalli Peetraju. **SOUTH:** House site of Pallem Nagabhushanam.

DHr Value: Rs. 10,00,000-00
Amin Value: Rs. 6,00,000-00

GOTTUMUKKALA RONALD RAJU
Advocate, High Court of AP/TS
State President
United Lawyer's Front of A.P
Eluru, Dt.16-01-2024

జాతీయ సదస్సుకు ముగ్గురు ఎంపిక

భీమడోలు : తిరుమల తిరుపతిలో ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే హెల్దీ గ్రామపంచాయతీ జాతీయ సదస్సుకు రాష్ట్రం తరపున జిల్లా నుంచి పాల్గొనే జట్టు సభ్యులుగా భీమడోలు గ్రామ సర్పంచి సునీత మాన్సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్.టాగూర్, భీమడోలు పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి ఎంపికయ్యారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి గరిష్టంగా ఒక్కొక్క జిల్లా నుంచి 15 మంది వరకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. దీనిలో భాగంగా జిల్లా నుంచి 13 మంది ఎంపికయ్యారు. వీరిలో జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, జెడ్‌పిటిసి, ఎంపిడిఒ ఒకరు, ఎంపిపి, ఎంపిటిసి, ఇద్దరు సర్పంచ్లు, ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఒక పంచాయతీ విస్తరణ అధికారి, ఆరోగ్య శాఖ నుంచి ఒకరు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నుంచి ఒకరు ఉన్నారు. అత్యధికంగా భీమడోలు నుంచి దీనిలో పాల్గొనేందుకు ముగ్గురికి అవకాశం లభించింది. పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించిన లక్ష్యాలను పూర్తి చేసినందుకు వీరి ఎంపిక జరిగిందని పంచాయతీరాజ్ కమిషనర్ తెలిపారు. వీరు తిరుమల తిరుపతిలో మూడు రోజులపాటు జరిగే సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు.

కళాకారుడిని కోల్పోవడం బాధాకరం

టి.నర్సాపురం : కళామతల్లి ముద్దుబిడ్డ బుర్రకథల బ్రహ్మం వంటి మంచి కళాకారున్ని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని ప్రముఖ కవి, రచయిత, కళాకారుడు తిప్పాభట్ల రామకృష్ణ అన్నారు. మండలంలోని బొరంపాలెం గ్రామానికి చెందిన బుర్రకథల బ్రహ్మం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సంతాప సభను బుధవారం సరస్వతీ బుర్రకథ దళం ప్రధాన కథకుడు వీరమల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సహాయ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమల్ల మధు అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టివిఎస్ రాజు మాట్లాడుతూ హాస్యం అంటే వ్యంగ్యంగా బూత్ అర్థాలు వచ్చే విధంగా హాస్యం పండిస్తున్న ఈ కాలంలో బ్రహ్మాచారి హాస్యం అంటే ఓ ప్రత్యేకత సంతరించుకునే విధంగా హాస్యానికి ఒక ఆశయం ఉండాలని తాను నమ్మిన ఆశయానికనుగుణంగా బుర్రకథలు హాస్యం చెప్పే వారిని కొనియాడుతూ తిప్పర్తి వీరబ్రహ్మం తన కళని ఇంటిపేరుగా మార్చుకొని, బుర్రకథ బ్రహ్మంగా పేరు సంపాదించుకున్న వక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ బుర్రకథ కళాకారులు చిలుకూరి సుబ్బయ్య చారి, టివిఎస్ రాజు, షేక్ సుభాని, తోట సత్యనారాయణ, బిఎన్.సాగర్, బచ్చు జగ్గయ్య, ఫ్రాన్సిస్, వీరమల్ల మధు, పలువురు కళాకారులు నివాళులర్పించారు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

భీమడోలు : ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయలు 553వ జయంతి కార్యక్రమాన్ని భీమడోలులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు భీమడోలు సంత మార్కెట్‌లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఇదే క్రమంలో పూల మొక్కలను నాటారు. పలువురు వక్తలు శ్రీకృష్ణదేవరాయలు చరిత్ర, ఆయన హాయాంలో దేశానికి జరిగిన ప్రయోజనాలు ఇతర అంశాల గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్యనారాయణ, యర్రం శెట్టి ఏడుకొండలు, ఈతకోట బాబి పాల్గొన్నారు.

మీడియాకు అండగా దళిత సంఘాలు

ముదినేపల్లి : మండలంలోని దేవపూడి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేల బరిలో ఏదో గొడవ జరిగిందని ముదినేపల్లి మండల విలేకరులందరూ కలసి వెళుతుండగా వణుదుర్రు గ్రామ సమీపంలో ఆక్వా చెరువు వద్ద విలేకరులపై చెరువు తవ్వుతున్న వ్యక్తి దౌర్జన్యం చేయడం అన్యాయమని రాష్ట్ర మాల మహానాడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ సేవా నాగ జగన్ బాబురావు అన్నారు. బాబురావు ఆధ్వర్యంలో ముదినేపల్లిలో దళిత నాయకుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బాబురావు మాట్లాడుతూ ముదినేపల్లి మండలం విలేకరులకు అండగా ఉంటామన్నారు. దూలం నాగేశ్వరరావు ఎంఎల్ఎ అయిన తరువాత నుంచి విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు గూట్లపాలు, ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - ముదినేపల్లి

మద్యం మత్తులో ఒక వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని వణుదుర్రు గ్రామంలో మంగళవారం రాత్రి 9:30 సమయంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జంపన రామకృష్ణ దుర్గ ప్రసాద్‌కు, అదే గ్రామానికి చెందిన కాగిత సుబ్బారావుకు 2015లో పాత గొడవలు ఉన్నాయి. పాత గొడవలు మనసులో పెట్టుకున్న సుబ్బారావు జంపన రామకృష్ణ దుర్గాప్రసాద్‌ను కర్రతో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు క్షతగాత్రున్ని ముదినేపల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి, అక్కడ నుంచి గుడివాడ ఏరియా ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 148/2013 ఇన్
ఓ.ఎస్. నెం. 81/2007

బిట్వీన్:
పువ్వాడ రామాంజనేయులు (డైడ్) -డిక్రీ హోల్డర్
అండ్ వగైరా
మరియు
చిట్లూరి పురుషోత్తం (డైడ్), వగైరా
-జడ్జిమెంట్ డెటార్సు

పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రి బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 02-02-2024వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

వాది తరపు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:

ఐటమ్ నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు

ఐటమ్ నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు

ఐటమ్ నెం.3: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-

ఐటమ్ నెం.4: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-

ఐటమ్ నెం.5: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-

ఐటమ్ నెం.6: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-

ఐటమ్ నెం.7: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-

1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం
అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-

అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు

మహారాజశ్రీ ఏలూరు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 113/2013 ఇన్
ఓ.ఎస్. నెం. 139/2009

బిట్వీన్:
గర్లపాటి కృష్ణమూర్తి -డిక్రీ హోల్డర్
మరియు
చారుగుళ్ల సుబ్బరాజు & వగైరా
-జడ్జిమెంట్ డెటార్సు

పై నెంబరు దాఖలా వారంటు గ్రంధములో డిక్రి బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో **ది. 02-02-2024వ తేదీన ఉదయం గం॥ 10.30లకు** బహిరంగంగా వేలం వేయుదురు. కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

వాది తరపు దాఖలు చేసిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తి

పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రీ, చింతలపూడి గ్రామ కంఠం, ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా మొత్తము చ॥గ॥ 1118-2లు స్థలము మరియు డోరు నెం. 8-45రు అసెస్‌మెంట్ నెం. 1006, 1007 మరియు అందులో గల పంచాయితీ అసెస్‌మెంట్ నెం. 3901రు గల రేకుల షెడ్డు వగైరా క్రింద తెలిపిన 7 అయిటమ్ ఆస్తికి హద్దులు:

ఐటమ్ నెం.1: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 134-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** గురుభట్లగూడెం రోడ్డు అ. 39-5లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-0లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 37-8లు.
అమీనా కిమ్మత్తు: రూ. 10,72,000/-లు

ఐటమ్ నెం.2: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్ నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 117-2-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 32-7లు. **దక్షిణం:** ఐటమ్ నెం.1 దాఖలా కొనకళ్ళ సాయిబాబా వగైరాలు మరియు సత్రం స్థలము అ. 58-6లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 18-7లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.3రు దాఖలా స్థలం అ. 58-3లు.
అమీనా కిమ్మత్తు: రూ. 9,37,600/-లు

ఐటమ్ నెం.3: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 189-3-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి నారాయణరావు గారి స్థలం అ. 23-8లు. **దక్షిణం:** ఐటమ్ నెం.2రు దాఖలా స్థలం అ. 58-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 30-4లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.4రు దాఖలా స్థలం అ. 68-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 15,14,400/-

ఐటమ్ నెం.4: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 157-7-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 25-1లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 3రు దాఖలా స్థలం అ. 68-0లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 15-6లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.5రు దాఖలా స్థలం (ఐటమ్ నెం.5, 41.3లు మరియు చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 30.9లు) అ. 72-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,61,600/-

ఐటమ్ నెం.5: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 182-0-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 35-0లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 4రు దాఖలా స్థలం అ. 41-3లు. **పడమర:** పంచాయితీ రోడ్డు అ. 34-11లు. **ఉత్తరం:** ఐటమ్ నెం.6రు దాఖలా స్థలం అ. 52-5లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,56,000/-

ఐటమ్ నెం.6: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 187-1-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 26-5లు. **దక్షిణం:** ఐటమ్ నెం.5 రు దాఖలా స్థలం అ. 52-5లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 40-10లు. **ఉత్తరం:** ఐటమ్ నెం. 7రు దాఖలా స్థలం అ. 47-9లు.
అమీనా కిమ్మత్తు: రూ. 14,96,800/-

ఐటమ్ నెం.7: పశ్చిమగోదావరి జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి సబ్ రిజిష్ట్రారు యిలాకా, చింతలపూడి గ్రామ కంఠంలో ఆర్.యస్. నెం. 913/1ఎ రు దాఖలా య. 15-98ట్లులో గురుభట్లగూడెం రోడ్డుకు ఉత్తరము వైపున గల చ॥గ॥ 150-5-0లు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** చిట్లూరి చలపతిరావు గారి స్థలం అ. 34-9లు. **దక్షిణం:** ఐటమ్ నెం. 6రు దాఖలా స్థలం అ. 47-9లు. **పడమర:** పులిపాటి చక్రధరరావు వగైరాల స్థలం అ. 27-1లు. **ఉత్తరం:** జె.ఎం.గ్జేవియర్ వగైరాల స్థలం అ. 40-0లు.
అమీనా కిమ్మత్తు: రూ. 12,04,000/-

1 నుండి 7 అయిటమ్‌ల మొత్తం
అమీనా కిమ్మత్తు (విలువ) రూ. 89,42,400/-

అంబటి మణికుమార్
అడ్వకేట్, ఏలూరు